


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,28 ఏప్రిల్ 2025



## కూటమి ప్రభుత్వం రాకతో

# మత్స్యకారుల దశ మారింది

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఎన్నికల్లో మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ. 20,000 ఆర్థిక సాయం అందించి రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరేలా మత్స్యకారుల సేవలో పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించడంతో మత్స్యకారుల దశమారిందని శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మత్స్యకారులకువేటనిషేధ సమయంలో మత్స్యకారుల సేవాపథకాన్ని ప్రారంభించడంతో బోటు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగిందిని, దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరిందని, ఎల్లప్పుడు మత్స్యకార వర్గాల ప్రజలు టీడీపీకి అండగా నిలబడ్డాయిని, వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ. 10,000 నుంచి రూ. 20,000 కు పెంచి అందించడం జరిగిందని, గత పాలకులు మత్స్యకారులను నమ్మించి మోసం చేశారని,ఫిష్ ఆంధ్రపేరుతో మత్స్యకారుల సొమ్ములను దోచుకున్నారని, 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార భృతిని ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందని, తెలుగుదేశం పార్టీకి ఎన్డీఏకూటమి ప్రభుత్వానికి వెన్నుముకగా నిలిచిన మత్స్యకారులను ఆదుకోవడం కూటమిప్రభుత్వబాధ్యతని కొండబాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఓనర్స్‌అసోసియేషన్ అధ్యక్షులు సంఘాని నాగేశ్వర రావు, అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడిరాజు, బలసాడి రంగారావు, చింతా పేర్రాజు, పినపోతు తాతారావు,మల్లాడి రాజు, చంద్రశేఖర్, కాటాడి రామకృష్ణ, తుమ్మల కొండలరావు, అరదాడి శివ, మూగు రాజు,చొడుపిల్లి సతీష్, అంగాడి దుర్గారావు, ఏరిపిల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ఏప్రియల్ 28న

# కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

**- ప్రజలు వారి సమస్యలను 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు నేరుగా ఫిర్యాదు చెయ్యవొచ్చు - కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రతి సోమవారం ప్రజాసమస్యలు పరిష్కారకోసం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం ఏప్రియల్ 28వ తేదీ సోమవారం యధావిధిగా కలక్టరేట్,డివిజన్,మండల కేంద్రంలో, మునిసిపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్,మునిసిపల్,మండల కేంద్రంలో ఉదయం 10.00 నుంచి మ. 1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు,జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్రస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టంచేశారు.

- తరువాయి 2లో..

## బాక్సింగ్ క్రీడాకారిణి నస్రీన్‌కు

# ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత

**- రూ.1,28,000 ఆర్థిక సహాయం అందజేత**
**- అన్ని విధాల అండగా ఉంటానని హామీ**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరంకు చెందిన జాతీయ బాక్సింగ్ క్రీడాకారిణి షేక్ నస్రీన్‌కు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేయూతనందించారు. చిన్నతనం నుండి బాక్సింగ్ క్రీడపై మక్కువ పెంచుకున్న నస్రీన్ కుటుంబసభ్యులు,దాతల ప్రోత్సాహంతో ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించి ఔరా అనిపించింది. తన అసమాన ప్రతిభతో నస్రీన్ 2019లో ఉత్తమ బాక్సర్‌గా అవార్డు అందుకుంది. 2028లో అమెరికాలో లాస్‌ఏంజెల్స్‌లో నిర్వహించనున్న ఒలంపిక్స్‌లో పాల్గొని దేశానికి పతకం అందించడమే లక్ష్యంగా సాగుతున్న నస్రీన్ కు ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి, రాజమండ్రిలో ఒక ప్రైవేట్ కంపెనీలో గుమస్తాగా పనిచేస్తున్న తండ్రి షేక్ మస్తాన్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనడంతో పాటు,ఒలంపిక్స్ క్రీడలకు సన్నద్ధం అవ్వాలంటే భారీగాఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతోదాతలఆపన్నహస్తంకోసం ఎదురు చూస్తుంది,ఇందులో భాగంగా నస్రీన్ తనసోదరుడితో



కలిసిశనివారం కాకినాడ క్యాంప్‌కార్యాలయంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను కలిసి తన పరిస్థితిని వివరించడంతో పాటు బాక్సింగ్‌లో తాను సాధించిన పతకాలు,అవార్డులు,భవిష్యత్ ప్రణాళికలు వివరించి ఆర్థికంగా చేయూత నందించాలని వేడుకుంది, నస్రీన్ అసమాన ప్రతిభ,ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు రూ. 1,28,000

- తరువాయి 2లో..

## గంగపుత్రుల సంక్షేమమే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**
**- వేట నిషేధ భృతి రూ.20 వేలకు పెంపు హర్షనీయం - రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం గంగపుత్రులకు ఇచ్చినఇచ్చినహామీని నిలబెట్టుకుంటూ వేటనిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భ్రుతి రూ. 10వేల నుండి 20 వేలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం ముదావహమని రాష్ట్రకార్మిక శాఖ మంత్రివాసంశెట్టిసుభాష్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 15నుండి జూన్ 14వరకు అంటే 61 రోజుల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా ఇంటికే పరిమితం కావలసి ఉంటుందని, ఆ సమయంలో మత్స్యకారుల జీవనం కోసం,వారి కుటుంబాలకు ఇచ్చే భ్రుతిని రెట్టింపు చేస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడినకూటమిప్రభుత్వం రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకారకుటుంబాలకు లబ్ధి చేకూరుస్తుందని అన్నారు. అంతేకాకుండా, మత్యాకారులకు నేరుగా వారి ఖాతాల్లో రూ. 20 వేలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ. 259 కోట్లుజమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాలో చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు.



అలాగే2014-19 మధ్య కాలంలో మత్స్యకారులకు వలలు,పడవలు, ఐస్‌బాక్సులు రాయితీలపై ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. చేపల వేట సమయంలో మత్స్య కారులు మరణిస్తే రూ. 10 లక్షల పరిహారం చెల్లిస్తున్నామని, వేటకు వెళ్ళే మర పడవలకు 3వేల లీటర్లు (మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున) లీటర్‌కు 9రూపాయల

- తరువాయి 2లో..

# సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ఆర్ఆర్‌బి హెచ్ఆర్ కళాశాల నందు సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ ఆదివారం ప్రారంభించారు. ఆర్ఆర్‌బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్చరీ, తైక్వాండో, బాక్సింగ్, సమ్మర్ కోచింగ్ క్యాంప్ గత ఏడాది నుంచి సాధించిన పథకాలన్నీ కూడా క్రీడాకారులకు అందజే శారు. ఈ ఏడాది కూడా మంచి పథకాల సాధించాలని క్రీడాకారులను కోరారు.

కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ కోట2 నుంచి 3 శాతానికి పెంచినందుకు గాను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులకి స్పోర్ట్స్ రిజర్వేషన్ పెంచడం వలన క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కోచ్ పి.లక్ష్మణరావు మాట్లాడుతూ సమర్ కోచింగ్ క్యాంప్ ఈరోజు నుండి మే 31 వరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులుకే.పద్మనాభం, కౌన్సిలర్ రాయుడు శ్రీనివాసరావు, అసోసియేషన్ సభ్యులు సోము గోవిందరాజు,కే చిన్నబ్బాయి, పి.వేణు,జి.శివప్రసాద్, బి.వంశీ, సతీష్, పిఈటిలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఓణీ వేడుకలు పాల్గొన్న బండారు శ్రీనివాస్

**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ఆలమూరులో సబ్బవరపు వారి ఓణీ వేడుకలు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. సబ్బవరపు రాంబాబు రాజ్యలక్ష్మి దంపతుల కుమార్తె చి.కావ్య ఓణీ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ప్రముఖ వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు చిన్నారి కావ్యాను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్లపురెడ్డి సత్య, సలాది జయప్రకాష్ నారాయణ, చేకూరి కృష్ణంరాజు, మెండు శ్రీనివాస్, డిపి రావు,చల్లా బాబి, సిరిగినీడి పట్టాభి, చల్లా వెంకటేశ్వరరావు నాగిరెడ్డి మహేష్, శ్రీపతి వీర వేణి ఎలుగుబంటి కనకయ్య మేక కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# 'ఉండి'లో జరిగిన అభివృద్ధి తెలుసుకొని మాట్లాడాలి



**కాళ్ళ,మేజర్‌న్యూస్ :** ఉండి నియోజవర్గంలో జరుగుచున్న అభివృద్ధిని వక్ర భాష్యం చెబుతున్న సిపిఎం పార్టీ నిజాలను తెలుసుకొని మాట్లాడాలని ఉండి, ఆకివీడు డిసి చైర్మన్స్ గోకరాజు శివ బాబు,తోట ఫణిబాబు అన్నారు. శివ బాబు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి చేయడంలో రఘురామకృష్ణంరాజు రాజీ పడే వ్యక్తి కాదని వారిపై అసత్య ప్రసారాలు మానుకోవాలని వారు అన్నారు. ఎవరికైనా అనుమానం ఉంటే తమతో వస్తే క్షేత్రస్థాయిలో సమస్యలను వివరించి చెప్తామని వారు తెలియ జేశారు. మొదటి ఎకరాకు ఎలాంటి నీరు అందుతుందో శివారు ఎకరా కూడా అదే నీరు అందించాలనిమురికి కాలువలను,పంట కాలవలను ప్రభుత్వ నిధు లు లేకపోయినా సొంత, దాతల సహకారంతో పనులు చేస్తూ రైతులకు ఇబ్బం ది లేకుండా చేస్తున్నామని వారు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి చూసి మాట్లాడాలని వారేహితవుపలికారు.ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారులకు మహర్దశ

## మత్స్యకార గ్రామాలకు టిడిపి అండగా నిలబడింది



**ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**కైకలూరు, మేజర్ న్యూస్,** కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల కుటుంబాల్లో మహర్దశ వచ్చిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా మత్స్య కారుల జీవనశైలి పరిశీలించి వేట నిషేధ సమయంలో రూ.20వేల సాయం విడుదల చేశారని కైకలూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు పేర్కొన్నారు. 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం. మత్స్యకార గ్రామాలకు టీడీపీకి అండగా నిలబడిం దన్నారు.సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని,రూ.10వేల నుంచి రూ.20వేలకు పెంచింది. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా? 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశపెట్టిందని తెలిపారు.

– చేపల ఎగుమతుల్లో ఏపీ టాప్ –రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉంది. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటుందని ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలి. మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలి అని నరసింహారావు అన్నారు.

# సోమవారం ఏప్రియల్ 28న కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

మొదటిపేజి తరువాయి

ప్రజలువ్యయ ప్రయసలుపడి ప్రభుత్వ కార్యాలయాలకు వొచ్చి ఫిర్యాదు చెయ్యకుండా 1100టోల్ ఫ్రీ నెంబర్‌కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా కూడా పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియ చేశారు.సత్వర పౌరసేవలను పొందేందుకు ప్రభుత్వం అమలులోకి తీసుకుని వొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# బాక్సింగ్ క్రీడాకారిణి నస్రీన్‌కు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత

మొదటిపేజి తరువాయి

నగదును నస్రీన్‌కు అందించడం తోపాటు, భవిష్యత్తులో అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీనిపై ఆనందం వ్యక్తం చేసిన షేక్ నస్రీన్ మాట్లాడుతూ ఇప్పటివరకు సహాయం కోసం ఎంతోమంది రాజకీయ నాయకులు, దాతలను సంప్రదించానని అయితే ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌లా ఆదరించిన వ్యక్తిని ఇప్పటివరకు చూడలేదన్నారు. సహాయం కావాలని తలుపు తట్టిన మొదటి రోజునే ఒక సోదరుడిలా ఆప్యాయంగా మాట్లాడి ఆర్థిక సహాయంఅందించడంతో పాటు భవిష్యత్తులోఅండగాఉంటానని హామీఇవ్వడం జీవితాంతం మర్చిపోలేనన్నారు.ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఇచ్చిన తోడ్పాటు,సహకారంతోఈఏడాదిమే నుండి డిసెంబర్ వరకు ఢిల్లీలో జరిగే శిక్షణా తరగతులకు హాజరవుతున్నాని, అందరి ఆశీస్సులతో వచ్చే ఒలంపిక్స్‌లో కచ్చితంగా పతకం సాధిస్తానని షేక్ నస్రీన్ తెలిపారు.

# గంగపుత్రుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజి తరువాయి

చొప్పున డీజిల్ రాయితీ ఇస్తున్నారనిఅన్నారు.మత్స్యకారులు ఎక్కువ గా ఉన్న మన రాష్ట్రంలో ఇలాంటి ప్రభుత్వ చర్యల వలన వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని మంత్రి సుభాష్అన్నారు. మన రాష్ట్రంలో555మత్స్య గ్రామాలు ఉన్నాయని,మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు అన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదలో 29 శాతం ఉండగా, 32 శాతం ఉత్పత్తులు ఎగుమతులు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కంటే మిన్నగా మత్స్యకారుల సంక్షేమా నికి కూటమి ప్రభుత్వంకృషి చేస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదని మంత్రి సుభాష్ వెల్లడించారు.

### నేతన్న నేస్తం పునరుద్ధరించి చేనేత కార్మికులను ఆదుకోవాలి

ఏలూరు,మేజర్ న్యూస్ : నేతన్న నేస్తం పథకాన్ని పునరుద్ధరించి చేనేత కార్మికులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా కమిటీ సమావేశం నిర్ణయించింది. ఆదివారం ఉదయం స్థానిక శనివారపు పేట వీవర్స్ కాలనీలో సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా చేనేత కార్మికులు ఉపాధి పోయి విధిన పడుతున్నారని అటువంటి కార్మికులను ఆదుకోవాలని మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి నెలకు రూ 2వేలు చొప్పున జీవన భృతి ఇచ్చి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు సమావేశంలో పేరక చిన్న వెంకటేశ్వరరావు ఎర్ర సాంబశివరావు గుత్తి పోతురాజు పగడాల నాగరాజు మాడా వెంకటేశ్వరరావు గుంటూరు సత్యవతి ఎర్ర ఈశ్వరి నార్ని విజయలక్ష్మి మువ్వల అన్నపూర్ణ గుత్తి దుర్గా కుమారి తదితరులు పాల్గొన్నారు.

### బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న చైర్ పర్సన్

**మొగల్తూరు,మేజర్‌న్యూస్:**మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ ఆదివారం ముత్యాలపల్లిలోని బండిముత్యాలమ్మను దర్శించుకున్నా రు. ఈ సందర్భముగా ఆలయ అధికారులు మర్యాద పూర్వకముగా స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. రాష్ట్ర ప్రజలంతా సుకసంతోషలతో ఉండాలని కోరుకున్నారు.

# 'పుట్టగొడుగుల'తో గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధి






రంపచోడవరం,మేజర్‌న్యూస్ : పుట్టగొడుగుల పెంపకం చేపట్టడం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో మహిళలు, యువతకు ఉపాధితోపాటు వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని హైఫర్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత పేర్కొన్నారు. రంపచోడవరం మండలం ఉసిరిజొన్నల గ్రామంలో కుటీర పరిశ్రమగా గత 10 సంవత్సరాలు నుండి పుట్టగొడుగుల పెంపకం చేపట్టిన సత్యనారాయణ అధ్వర్యంలో నవజీవన్ ఆర్గనైజేషన్, హైఫర్ ఇంటర్నేషనల్ సంస్థ సహకారంతో 4 మండలాల నుండి సుమారు 25 మంది రైతులకు 3 రోజులపాటు శిక్షణ అందించారు. దీనిలో భాగంగా మొదట వారి గడ్డిని ఏ విధంగా రెడీ చేసుకోవాలి, అదేవిధంగా వాటిని బ్యాగ్‌లలో ఏవిధంగా నింపాలి, ఎటువంటి విత్తనం వాడాలి వంటి ప్రక్రియను ట్రైనర్ సత్యనారాయణ ప్రాక్టికల్‌గా వారితో చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో హైఫర్ ఇంటర్నేషనల్ సంస్థ నుండి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ ఎటువంటి విత్తనం ఎంచుకోవాలి, పుట్ట గొడుగులు ఎన్ని రకాలు, వాటికి ఏవిధంగా ఎంత టెంపరేచర్ అందించాలి, డార్క్ రూమ్‌లో ఎన్ని రోజులు ఉంచాలి వంటి టెక్నికల్ విషయాలు తెలియజేశారు. శిక్షణ అనంతరం వారికి సర్టిఫికేట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ యస్.శ్రీనివాస్, బి.డి.ఓ ఎం.నాగేశ్వర రావు, డిఈఓ రాంలాల్, సియఫ్ లు చిన్నలుదొర, సాయి వెంకట్, సత్తిబాబు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

కాకినాడ,మేజర్‌న్యూస్ : మెడికల్ కాలేజీలలో ప్రవేశానికి మే 4వ తేదీన నీట్ పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 4వ తేదీన నిర్వహించ నున్న నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు సంబంధిత అధికారులు చేపట్టవలసిన అంశాలపై ఉత్తర్వులను జారీ చేశారు.

ఈ ఉత్తర్వులలో డిఆర్ఓ వెంకటరావు మే 4వతేదీ మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకూ నీట్ పరీక్ష జిల్లా కేంద్రం కాకినాడలో 10 పరీక్ష కేంద్రాలలో ఓఎంఆర్ విధానంలో జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 2880 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఎంపిక చేసిన 10 సెంటర్లలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆయన కోరారు. అన్ని కేంద్రాలకు కాంపౌండ్ వాల్ తప్పని సరిగా ఉండాని, కేంద్రాలన్నిటిలో సిసి కెమేరాలతో నిశిత పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా పరీక్ష కేంద్రాలన్నిటిలో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరారు.పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 ఆఫ్ బిఎన్ఎస్ఎస్(144అండర్ సెక్షన్ సిఆర్‌పిసి)అమలు చేయాలని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు.పరీక్షలు జరిగే రోజున పరీక్ష కేంద్రాలకు స్పెషల్ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షల నిర్వహణకు రిగ్యులర్ ఉద్యోగులను మాత్రమే ఇన్విజిలేటర్లుగా నియమించాలని, సైన్స్ బోధనా నేపద్యం కలిగిన వారెవరినీ నియమించకూడదని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నీట్ పరీక్షను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ ఆ ఉత్తర్వులో పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

**- ఎన్నికల్లో హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ.20,000 సాయం విడుదల**

రావులపాలెం, మేజర్ న్యూస్ : ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, ఎన్నికల్లో హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ.20,000 సాయం విడుదల చేసిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రార ంభించారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేయడం జరిగింది. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. మత్స్యకార గ్రామాలకు గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయి. వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయం అన్నారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ.300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా? అని ప్రశ్నించారు. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చాము, రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నాము, మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నాము, వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నాం అని తెలిపారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి, దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోందన్నారు.



# ఉపాధ్యాయుడు టిక్‌టాక్ సత్యనారాయణరాజు ఇక లేరు



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : టిక్ టాక్ ద్వారా వివిధ నృత్యాలు చేస్తూ అందరికీ సుపరిచితుడైన ఉపాధ్యాయుడు వేగేశ్న సత్యనారాయణ రాజు (52) ఆదివారం ఉదయం గుండెపోటుతో తన స్వగృహంలో తనువు చాలించారు. ఈయన మండలంలోని ర్యాలీ నెంబర్ వన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూనే ఖాళీ సమయాల్లో టిక్ టాక్ ప్రోగ్రాములు చేస్తూ అందరి మన్ననలు చూరగొన్నారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు వీరాభిమాని. ఈయన అంటే ఆయనకు కూడా అభిమానం. తరచూ ఫోన్లో సంభాషించుకునేవారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈయనకు భార్య, కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల ఎంపీడీవో వెంకట్ రామన్, ఎంఈఓ లు వర ప్రసాదరావు, పచ్చ సాహెబ్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, మాజీ ఎంపీపీ పి.ఎస్.రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ముదునూరి రామరాజు, మాజీ జెడ్పిటిసి చిలువూరి రామకృష్ణంరాజు, ఎంపిటిసి చిలువూరి బాబిరాజు, సర్పంచ్ గద్దం సుధా, యుటిఎఫ్ నాయకులు ప్రసాద్, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

# ర్యాలీ వాగ్దేవి నగర మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :మండలంలోని ర్యాలి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వాగ్దేవి నగర మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. వేకువజాము నుండి భక్తులు, గ్రామస్థులు అమ్మవారిని దర్శించుకొని, అమ్మవారికి ముడుపులు చెల్లించుకున్నారు. సాయంత్రం సిరిమానోత్సవం, తీర్థం, ఊయల సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏర్పాట్లను కార్యనిర్వాహ ణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి పర్యవేక్షించారు.



# బెల్ట్ షాపు నిర్వాహకుడు అరెస్టు



అమలాపురం,మేజర్‌న్యూస్: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిం టెండెంట్, అమలాపురం ఎస్.కే.డి.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై పి.బాలాజీ తన బృందంతో మం డలములో ఎక్సైజ్ నేరములకై దాడులు నిర్వహించగా అమలాపురం రూరల్ మండలంలో గల గున్నేపల్లి అగ్రహారం గ్రామంలో కేతా సాయిబాబు అనే వ్యక్తి పరిమితికి మించి మద్యం సీసాలు కలిగి ఉండుటవలన అరెస్టు చేసి సదరు మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడం జరిగినది అని ప్రొహిబిషన్ &ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,అమలాపురం వి.టి.వి.వి. సత్య నారాయణ తెలిపారు.

# 13న 'ఐటీడీఏ' పాలకవర్గ సమావేశం

**- ఐదేళ్ళ తర్వాత నిర్వహణకు ఏర్పాట్లు**
**- గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి రాక**
**- జిల్లాల విభజన తర్వాత తొలి సమావేశం**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఐదు సంవత్సరాలు సుదీర్ఘ విరామం తర్వాత ఎట్టకేలకు రంపచోడవరం ఐటీడీఏ పాలకవర్గ సమావేశం నిర్వహించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మే13వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం జరపడా నికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ చైర్మన్ ఎఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగే ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. రాష్ట్రంలో నూతన జిల్లాలు విభజన జరిగిన తర్వాత రంపచోడవరం ఐటీడీఏ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోకి చేరింది. ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాపరిధిలో రంప చోడవరం ఐటీడీఏ ఉన్న సమయంలో 2019 డిసెంబర్ నెలలో ఐటీడీఏ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఆతర్వాత రెండు విడతలు కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో అధికారులు ఐటీడీఏ పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించపోయారు. ఈలోగా రాష్ట్రంలో కొత్త జిల్లాలు విభజన, రంప చోడవరం ఐటీడీఏ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోకి మారడంతో పాటు జిల్లాలో పరిపాలనా పరంగా జిల్లా అధికారులు మార్పు, ఇతర కారణాలతో మొత్తం మీద ఐదేళ్ల రంపచోడవరం ఐటీడీఏ పాలకవర్గ సమావేశం జరగలేదు.

2019సంవత్సరానికి ముందు ఐటీడీఏ పాలకవర్గ సమావేశాలు జరిగే ప్రతిసారి ఈ సమావేశానికి హాజరైన మంత్రి గాని, జిల్లా కలెక్టర్ గాని మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి కచ్చితంగా ఐటీడీఏ పాలకవర్గ సమావేశంనిర్వహించడానికి చర్యలు తీసుకుం టామని ప్రకటించినా అమలుకు నోచుకోలేదు. కాగాఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ కాగా, వైస్ చైర్మన్‌గా జిల్లా పరిషత్ చైర్మన్ వ్యవహరిస్తారు. జిల్లాల విభజన తర్వాత జిల్లా పరిషత్తులకు విభజన జరగకపోవడంతో ప్రస్తుతం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఐటీడీఏ పాలకవర్గం వైస్ చైర్మన్‌గా ఈ సమావేశానికి రావాల్సిఉంది. ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఐటీడీఏ పీవో కన్వీన ర్‌గా వ్యవహరిస్తారు. ఇంకా ఈ సమావేశంలో ఐటీడీఏ పరిధిలోని ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జడ్పీటిసిలు, ఎంపిపీలు, అన్ని శాఖల జిల్లా, డివిజన్ అధికారులు పాల్గొంటారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన మండలాల్లో నెలకొన్న సమస్యలపై మాట్లాడేందుకు ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు ఎప్పటి నుండో ఐటీడీఏ పాలకవర్గ సమావేశం నిర్వహించమని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు ఐటీడీఏ పాలకవర్గ సమావేశం విషయమై ప్రభుత్వానికి గతంలో లేఖ రాశారు.

రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి పనులు, నిధులు ఖర్చుపై పాలకవర్గ సమావేశంలో చర్చ జరగాల్సి ఉంది. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారాలపైన మాట్లాడేందుకు గిరిజన ప్రజాప్రతినిధులు సమాయత్తం అవుతున్నారు. అయితే గతంతో పోలిస్తే గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల విషయంలో జాప్యం జరగడం వల్ల ఐటీడీఏ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంది. అలాగే ఐటీడీఏ ను అధికారులు, సిబ్బంది కొరత సైతం వేధిస్తోంది. దీంతో గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదు.

## టీటీడీ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల సిఫార్సు లెటర్స్ చెల్లవంటూ అవాస్తవ ప్రచారాలు చేయవద్దు

**- టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** టీటీడీ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల సిఫార్సు లెటర్స్ మే 1 నుండి జూన్ 30 వరకు రద్దు అని వస్తున్న వార్తలు అవాస్తవం అని టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. టీటీడీ పాలకమండలి బోర్డ్ సిఫార్సు లెటర్స్ రద్దు పై ఇటువంటి తీర్మానం చేయలేదని నెహ్రూ తెలిపారు. సిఫార్సు లెటర్స్ యధాతథంగా కొనసాగు తాయని టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తెలిపారు.

## "వాటర్ స్ప్రింకిల్డ్ మెషిన్" ద్వారా వేడి తీవ్రత, ధూళి తగ్గించే దిశగా చర్యలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌లో భాగంగా నగరంలో గాలి నాణ్యతను పెంచడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనరు కేతన్ గార్గ్ పేర్కొన్నారు. నవంబర్ 2024 నుండి రూ. 48 లక్షల ఎన్కాప్ నిధులతో కొనుగోలు చేసిన "వాటర్ స్ప్రింకిల్డ్ ఫాగ్ కొనన్ మిస్టింగ్ మెషిన్" ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ వాహనం ద్వారా మంచి నీటిని గాలిలోకి చల్లటం ద్వారా గాలిలోని కాలుష్యాన్ని తగ్గించబడుతుందని దుమ్ము మరియు ధూళిని నీటి బిందువులతో అణిచివేస్తుందన్నారు. వేసవి దృష్ట్యా గాలి ఉష్ణోగ్రతను తగ్గించడం: స్ప్రింక్లర్ల నుండి నీరు వెదజల్లడం ద్వారా , వేడి తరంగాల సమయంలో గాలిని చల్లబరుస్తుంది, ఇది మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ధూళిని తొలగించండి: స్ప్రింక్లర్లు నేల మరియు కాలిబాటను తేమగా మార్చడానికి సహాయపడతాయి, దుమ్ము తుఫానుల సమయంలో బలమైన గాలుల ద్వారా దుమ్ము ఎగిరిపోకుండా నిరోధించవచ్చు. గాలి నాణ్యతను మెరుగుపరచండి: ధూళిని తగ్గించడం ద్వారా, స్ప్రింక్లర్లు మొత్తం గాలి నాణ్యతను మెరుగు పరుస్తాయన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా నగరంలో వాటర్ స్ప్రింకిల్డ్ ఫాగ్ కొనన్ మిస్టింగ్ మెషిన్ ద్వారా నీటి వెదజల్లే ప్రక్రియ ను కొనసాగించడం పట్ల నగర ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా గ్రామ దేవతలు గంగాలమ్మ, తాళమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాలు



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తొండంగి మండలం సీతారామపురం గ్రామంలో గంధ అమావాస్య సందర్భంగా గ్రామ దేవతలు అయిన గంగమ్మతల్లి, తాళమ్మతల్లి జాతర మహోత్సవాల్లో భాగంగా టిడిపి యువ నాయకులు యనమల రాజేష్‌ని సీతారామపురం టిడిపి నాయకులు అమ్మవారి జాతర మహోత్సవానికి ప్రత్యే కంగా ఆహ్వానించారు. ముందుగా యువనేత రాజేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానించిన గ్రామస్తులు గింజాల గింజాల బూబయ్య , గింజల సూరిబాబు, పెండ్యాల స్వామి, సారిపల్లి బాబురావు, తదితరులు యువ నాయకులు రాజేష్ ఆహ్వానించారు. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో కోలాటం, తప్పేటు గుళ్ళు, శుభ రాతలు, వెంకన్న బాబు పాట, ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం - పాల్గొన్న భక్తులు



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దా పురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు ఆదివారం అన్నప్రసాద వితరణ దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వేదపండితులు ఐ. వి. ప్రసాద్ శర్మ, ఎన్. వి. శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచం ద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్,సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు,లోవ,శివ తదిత రులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా దేవస్థాన ఆధ్వర్యంల ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మీ పరిశీ లించి, మజ్జిగ పంపిణీ చేశారు. బాటసారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలవేళ పథకాల గోల.. అమలు చేయలేక ఎన్డీఏ ప్రభుత్వం ఢీలా

**- జమ్మలమడక నాగమణి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని పగ ల్బాలు పలికి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం పథకాల అమలు చేయలేక ఢీలాపడిం దని వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మల మడక నాగమణి ఎద్దేవా చేశారు. చంద్రబాబు మాటలునమ్మి మోసపోయా మని గ్రహించిన ప్రజలు పథకాలు ఎప్పుడు అమలు చేస్తారా అని పడిగాపులు కాసే దుస్థితిలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని ఆమె విమర్శించారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నవరత్నాలలో భాగంగా అమ్మ ఒడి అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. అమ్మఒడి అంటేనే ఒక భరోసాఅని అర్థం. అంతే భరోసాగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిఈ పథకాన్ని, తల్లులకు వారి పిల్లల చదువు కోసం జగనన్న అమ్మబడి అని పేరుతో ప్రతి పేదరికంలో ఉన్నకుటుంబంలోని తల్లులు తమ పిల్లలను బడికి పంపేలా ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలని సమానత్వం ఉండాలని బడికి క్రమం తప్పకుండా హాజరు కావాలని, పిల్లలు బాగా చదవాలని లక్ష్యంతో ప్రవేశపెట్టి, క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం అమలు చేసి, విద్యార్థుల చదువులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. కానీ 2024 ఎలక్షన్‌లో కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత అదే పథకాన్ని తల్లికి వందనం అని పేరు మార్చిఆపేరుకు ఆతల్లులకు పంగనామాలు మాత్రం పెట్టారన్నారు.

అసెంబ్లీ సాక్షిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరచలేం అని ఒక నివేదికతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి ఎన్నో మోసపురమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్కపథకం కూడా అమలు చేయలేక కుదేలయ్యిం దన్నారు. ఇప్పుడు వాయిదాలు పద్ధతిగా తల్లికి వందనం ఇస్తాననడంతో, ప్రతి తల్లి నివ్వెరపోయారని అన్నారు. మోసపూరిత "సూపర్ 6"హామీలతో అధికారంలోకి వచ్చి,ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని కూటమి ప్రభుత్వంపట్ల అన్నివర్గాల ప్రజలు ముఖ్యంగా మహిళలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# ముగిసిన “క్వాంటమ్ సైన్స్ & టెక్నాలజీ”పై అవగాహన సదస్సు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో యుసిఇకె కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్‌ఈ) విభాగం ఆధ్వర్యంలో అలూమ్ని ఆడిటోరియం నందు క్వాంటమ్ ఎకోసిస్టమ్స్ టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూఇటిసిఐ) మరియు నేషనల్ క్వాంటమ్ మిషన్ (ఎన్‌క్యూఎం)ల సంయుక్త సహకారంతో జెఎన్‌టియుకె అనుబంధ కళాశాలలు, వివిధ రాష్ట్రాలలోని ఇంజనీరింగ్ & డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు రెండు రోజుల పాటు “క్వాంటమ్ సైన్స్ & టెక్నాలజీ” అనే అంశంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సు ఆదివారం సాయంత్రంతో ముగిసింది. జెఎన్‌టియుకె ఐక్యూఏసి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ. ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, యుసిఇకె సిఎస్‌ఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎల్.సుమలత కో–ఆర్డినేటర్లుగా అధ్యక్షత వహించిన ముగింపు కార్యక్రమంలో ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ గారు, రీసోర్స్ పర్సన్‌లు శంతను శర్మ (క్యూఇటిసిఐ), డా.అనిర్బన్ ముఖర్జీ (టిసిఎస్), జి.శ్యామ్‌సుందర్ సంతోష్ కుమార్(క్వాంటమ్&ఏఐ టెక్ ఇన్నోవేషన్)లు వేదికనలంకరించారు.

ఈసందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్ కె.ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సాంకేతికత కాలంలో క్వాంటమ్ సైన్స్&టెక్నాలజీ రంగం అద్భుతమైన పురోగతిని సాధిస్తుందన్నారు. క్వాంటమ్ సైన్స్ & టెక్నాలజీపై రెండు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించిన అవగాహనసదస్సుకుకో–ఆర్డినేటర్లుగావ్యవహరించిన ప్రొ.ఎంహెచ్ ఎం.కృష్ణప్రసాద్, ప్రొ.ఎల్.సుమలతలను, రీసోర్స్‌పర్సన్‌లను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత ఆధునిక సాంకేతికత కాలంలో క్వాంటమ్ టెక్నాలజీకై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని యువత క్వాంటమ్ టెక్నాలజీని చక్కగా ఉపయోగించుకు నేందుకు మంచి వేదికను ఏర్పాటుచేయాలన్నారు.వ్యాధులను ముందుగా గుర్తించడానికి క్వాంటమ్ సెన్సార్‌లు, మెరుగైన రోగనిర్ధారణ కోసం క్వాంటమ్ ఇమేజింగ్ పద్ధతులు, ప్రొడక్షన్, సప్లయి చైన్, కమ్యూనికేషన్ & నావిగేషన్ అప్లికేషన్‌ల అభివృద్ధి, ఔషధ ఆవిష్కరణ, బ్యాంకింగ్ భద్రతమరియు ఔషధఆవిష్కరణలకు ఉపకరిస్తుందన్నారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీ పరిసర ప్రాంతాలలో అనేక చమురు కంపెనీలు, ఆక్వాకల్చర్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్నందున, వీటిని అనుసంధానిస్తూ క్వాంటమ్‌టెక్నాలజీని ప్రతీ ఒక్కరికి అందుబాటు లోకి తీసుకువస్తే క్వాంటమ్ టెక్నాలజీకి కాకినాడ నగరం లైట్ హౌస్ వలె వెలుగొందుతుందన్నారు. అదేవిధంగా వచ్చే విద్యాసంవత్సరం నుండి క్వాంటమ్ టెక్నాలజీలో జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులకు మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను అందించనుండడంతో పాటు పిజి డిప్లమో, ఎంటెక్ ప్రోగ్రామ్‌లను కూడా ప్రారంభించనున్నామన్నారు. అధ్యాపకులు క్వాంటమ్ టెక్నాలజీపై మరింత అవగాహన పెంపొందించుకునేలా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. అనంతరం రీసోర్స్‌పర్సన్‌లు డా.అనిందిత బెనర్జీ (సిడాక్), పి.ఇమ్మానుయేల్ (ఎంఎన్‌ఐటి, జైపూర్)లు పోస్ట్ సెకండరీ క్వాంటమ్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియాపై, డా.అనిర్బన్ ముఖర్జీ (టిసిఎస్), లక్ష్య ప్రియదర్శి (క్యూపైఏఐ), ఆర్కా ముఖర్జీ (సిడాట్)లు క్వాంటమ్ ల్యాబ్స్ ఇన్ ఇండియాపై, జి.శ్యామ్‌సుందర్ సంతోష్ కుమార్ (క్వాంటమ్ & ఏఐ టెక్ ఇన్నోవేషన్), డా.సునీల్ గుప్తా (సిఇఓ, క్యూఎన్‌యు ల్యాబ్స్),డా.అనిందిత బెనర్జీ (సిడాక్)లు క్వాంటమ్స్ స్కిల్స్ రిక్వైర్‌మెంట్స్‌పై ప్యానల్ చర్చలు నిర్వహించారు. అలాగే ఆర్కా ముఖర్జీ (సిడాట్) క్వాంటమ్‌కంప్యూటింగ్‌పై,లక్ష్య ప్రియదర్శి (క్యూపైఏఐ) క్వాంటమ్ కంప్యూటింగ్ ఫర్ రియల్ అప్లికేషన్స్‌పై, డా.అంకుర్ రైనా (ఐఐఎస్ఇఆర్, భోపాల్) క్వాంటమ్ కంప్యూటర్ నిర్మాణంపై, డా.సునీల్ గుప్తా (సిఇఓ, క్యూఎన్‌యు ల్యాబ్స్) క్వాంటమ్ సేఫ్ ఎన్‌క్రిప్షన్‌పై, డా.అభిషేక్ తివారీ (సిడాక్) క్వాంటమ్ యాక్సలరేషన్ ఆన్ ఎఫ్‌పిజిఏ కార్డ్స్‌పై, డా.అనిర్బన్ ముఖర్జీ (టిసిఎస్) యాక్సలరేటింగ్ క్వాంటమ్ కెమిస్ట్రీ ఆన్ డిస్ట్రిబ్యూటెడ్ జిపియు & సిపియుపై, స్వామినాధన్ అయ్యర్ (42 ల్యాబ్స్) క్రిప్టోగ్రఫీపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం రెండురోజుల నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరైన అధ్యాపకులకు ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్. కె.ప్రసాద్, రీసోర్స్‌పర్సన్‌లు సర్టిఫికెట్‌లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యూఇటిసిఐ ఫౌండర్ & సిఇఓ రీనా దయాల్, డైరెక్టర్‌లు, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్, మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్‌లు,విభాగాధిపతులు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలలు,పలు రాష్ట్రాలలోని ఇంజనీరింగ్&డిగ్రీ కళాశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలో 85 మంది ఎంపిక

**– ఉద్యోగాల కల్పన నిరంతర ప్రక్రియ**

**– నిరుద్యోగులకు నియామక పత్రాలు అందజేసిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం,మేజర్ న్యూస్ :** నిరుద్యోగ సమస్య నిర్మూలించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీల్లో రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాలో 85 మంది ఎంపిక అయ్యారు. వివిధ కంపెనీలకు ఎంపికైన వారికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయా కంపెనీల ప్రతినిధుల సమక్షంలో ఆదివారం సాయంత్రం నియామక పత్రాలు అందించారు. ఈ జాబ్ మేళాలో అమర్ రాజా, హీరో మోటో కార్ప్, లక్స్ షేర్ కంపెనీల ప్రతినిధుల హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎంపికైన వారు చిత్తూరు, తడ, శ్రీ సిటీ, తమిళనాడు తదితర ప్రాంతాల్లో పనిచేయనున్నారు. వీరికి రూ.20 వేలు నుంచి 22 వేలు వరకు వేతనం అందిస్తారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను సమూలంగా రూపుమాపేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

రాష్ట్రంలోని పలు కంపెనీలతో ఒప్పందం చేసుకొని దశలవారీగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఉపాధి కల్పన నిరంతర ప్రక్రియగా సాగిస్తామన్నారు. ఇంటర్వ్యూలో ఎన్నికైన అభ్యర్థులకు మంత్రి సుభాష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

నీతి, నిబద్ధత, క్రమశిక్షణతో కష్టపడి పనిచేస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో అమర్ రాజా కంపెనీ హెచ్‌ఆర్ కళ్యాణ్, హీరో మోటో కార్స్ హెచ్ ఆర్ సురేష్, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, సీఈవో అనిల్ ఉండు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన మంత్రి సుభాష్ కు, మంత్రి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కంపెనీల హెచ్‌ఆర్ లకు ఉద్యోగ అవకాశం పొందిన వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రమశిక్షణ, ఐక్యమత్యమే కాదు సమాజ సేవ కూడా మాబాధ్యత

**– నిరూపిస్తున్న 18 ఆంధ్రా బెటలియన్ క్యాడెట్స్**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయలో గత ఆరు రోజులగా జరుగుతున్న మొదటి వార్షిక శిక్షణా శిబిరం (ఎటిసి 1) లో పాల్గొన్న ఎన్‌సిసి క్యాడెట్స్, పిఎ స్టాఫ్, అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్స్, ఇతర సివిల్ సిబ్బంది తెలుపుతూ ఎన్‌సిసి అంటే కేవలం క్రమశిక్షణ, ఐక్యమా త్యమే కాదు, సమాజ సేవ కూడా మా బాధ్యత అని నిరూపించే పంథాలో ఆదివారం రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో 18 ఆంధ్రా బెటెలియన్ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ మరియు ఎటిసి1 క్యాంప్ కమాండెంట్ మేజర్ కె.మహమ్మద్ ఆసిఫ్ నేతృత్వంలో బ్లడ్ డోనేషన్ క్యాంప్ నిర్వహించారు. ముందుగా సుబేదార్ మేజర్ ఆఫీసర్ కె.హేమంత్ కుమార్ రక్తదానం చేయగా, మిగతా పిఎ స్టాఫ్, ఎన్‌సిసి క్యాడెట్స్, సివిల్ సిబ్బంది సమాజ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రవ ంలో లెఫ్టినెంట్ సనపల సత్యనారాయణ, సెకండ్ ఆఫీసర్ రాం బాబు, సిహెచ్.అబ్బులు, థర్డ్ ఆఫీసర్ రాంబాబు, జి.వి.వి.ప్రసాద్, జెసిఓ & క్యాంప్ బిహెచ్‌ఎమ్ శక్తివేలు, రఫి, సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతులు

**– లైబ్రేరియన్ పాలంకి నాగరాజు**



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో ప్రధమశ్రేణిశాఖా గ్రంధాలయంలో ఆంధ్రప్రదేశ్ పౌరగ్రంధాలయ శాఖ సంచాలకుల ఉత్తర్వులు పురస్కరించుకుని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఉత్తర్వులు మేరకు ఏప్రిల్ 28 నుండి జూన్6వరకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిం చబడునని, గ్రంధాలయాధికారి పాలంకి నాగరాజు తెలిపారు. ఈ శిబిరాల్లో కథనాలు, కథలు, సృజనాత్మక విషయాలతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్, మేథమెటిక్స్ నేర్పించబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి ప్రముఖ కిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ లో 2015సం.లో బిటెక్ పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం కాలేజ్ ప్రాంగణంలో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల యోగ్యతా వివరాలు తెలుసుకుని, వారి అభివృద్దిని అభినందిస్తూ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ డా.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పూర్వ విద్యార్థుల కళాశాల ప్రాంగణంలో వారి జీవిత అనుభవాలు, కళాశాలలోవారు తెలుసుకున్న విషయాలు నెమరువేసు కున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుపుతూ కళాశాల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని తెలుపుతూ కేడా (కిట్స్ ఇంజనీర్స్ డెవలప్‌మెంట్ అసోసియేషన్) అనే ప్రతిపాదనతో అన్ని సంవత్సరాల విద్యార్థులకు వారు అన్ని విధాలా సహకరిస్తామని వారు తెలియజేశారు.ఈకార్యక్రమంలో అకడమిక్ డీన్ డా.సర్వ రామేశ్వరుడు, హెచ్‌ఓడి కుమార్‌రెడ్డి, ఏఓ పెదకాపు, హెచ్‌ఓడిలు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల సేవలో కాకినాడ టౌన్ బ్యాంక్

- ఈ ఏడాది మార్చి 31కి 15.53 కోట్ల నికర లాభం
- టౌన్ బ్యాంక్ చైర్మన్ రవీంద్ర వెల్లడి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఖాతాదారులకు మరిన్ని సేవలను ది కాకినాడ కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్ అందిస్తోందని ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 15.53 కోట్ల రూపాయలను నికర లాభం ఆర్జించిందని టౌన్ బ్యాంక్ చైర్మన్ చిట్టూరిరవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కోఆపరేటివ్ బ్యాంకుల్లో 46 బ్రాంచీలతో రెండవస్థానంలో ఉందని ఖాతాదారులకు చెప్పారు. ఆదివారం టౌన్‌బ్యాంక్ ఖాతాదారులతో సమావేశం కాకినాడలోని సుబ్బయ్య గ్రాండ్ హోటల్లో జరిగింది. బ్యాంక్ సంబంధించిఆర్థికవివరాలనుఖాతాదారులకు రవీంద్ర వెల్లడించారు. ఈఏడాది మార్చి31కి 1110.40కోట్ల డిపాజిట్లు, 750.16 కోట్లు రుణాలు ఉన్నట్లు చెప్పారు. ఖాతాదారులకు మేలైన సేవలు అందించి వారి మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. ఇంకా బ్యాంకు పురోగతిపై ఆయన వివరించారు. టౌన్ బ్యాంకులో ఫోన్ పే, గూగుల్ పే, మొబైల్ బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని ఏర్పాటుచేశామనిచెప్పారు. ప్రస్తుతం బ్యాంకు ఎనిమిది ఏటీఎంలు ఏర్పాటు చేయగా ఆరు సొంత భవనాలు కలిగి ఉన్నాయన్నారు. నిర్వహణలేనిఖాతాల సొమ్మును గత ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 2.54కోట్ల రూపాయలను రిజర్వ్ బ్యాంకు ఖాతాకుపంపించినట్లు చెప్పారు. ఒకవేళ ఎవరైనా ఖాతాదారులు తమ ఖాతా సొమ్మును వాపస్ చేయమని కోరితేవారిగుర్తింపును పరిశీలించి నిర్ణీత దరఖాస్తు ఆధారంగా ముందస్తుగా బ్యాంకు చెల్లింపులు చేసి ఆ మొత్తానికి తగిన ఆధారాలతో రిజర్వ్ బ్యాంక్ నుండి క్లైమ్ చేసుకోవాలని తెలిపారు. నిర్వహణలో లేని ఖాతాలను పునరుద్దరించేందుకు కృషి చేస్తామని తెలిపారు చెప్పారు. బ్యాంకు నుండి ఏడాదికి పౌరులకు 50 వేలు, సీనియర్ సిటిజనులలో లక్ష రూపాయలు వడ్డీ తీసుకునే వారికి పన్ను మినహాయించాలని ఉన్నా వీరు 15జి లేదా 15హెచ్ ఫారాలను అందించి పొందాలన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్లో ఈ మినహాయింపు పొందేందుకు వ్యక్తులు ఫోన్‌నెంబర్లతో పాటుఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరని నిబంధనను విధించిందని అందువల్ల ఫోన్‌నెంబర్,ఆధార్ అనుసంధానం బ్యాంకు ఖాతాకు చేసుకోవాలని సూచించారు. ఖాతాదారులకు సుమారు 45 ఏళ్ల నుండి టౌన్ బ్యాంక్ రకరకాలసేవలందిస్తూ వారిమన్ననలను పొందు తుందని చైర్మన్ రవీంద్ర చెప్పారు. సైబర్ నేలలు ఎక్కువగా జరుగుతున్నాయని మీకు వచ్చిన ఓటీపీ మీ కార్డు పిన్ నెంబర్ గాని బ్యాంక్ నుండి ఎవరు ఫోన్ చేసి అడిగినా ఆనెంబర్లు చెప్పవద్దని సూచించారు. అనంతరం ఖాతాదారులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలను రవీంద్ర నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్లుసత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, కంటిపూడి సత్య నారాయణ,సీఈవో సి.సుగుణ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గామ్ ఉగ్ర దాడికి నిరసనగా చిరు వ్యాపారులు ర్యాలీ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** కాశ్మీర్ పెహల్గాం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడిలో అసువులు బాసిన భారతీయులకు ఘన నివాళులు అర్పిస్తూ ఏలేశ్వరంలో చిరు వ్యాపారులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రమైన ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్లో చిరు వ్యాపారుల సంఘం నాయకులు బంక రాజు, ధన బాబు, అలమండ నాగేంద్ర కుమార్, వెంకటేశ్వరరావు, శిడగం శ్రీనివాసరావుల నాయకత్వంలో బాలాజీ సెంటర్లో చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదుల పైశాచికత్వానికి బలైపోయిన టూరిస్టుల ఆత్మకు శాంతి కలగాలని, మృతుల కుటుంబాలకు దేశ ప్రజలందరూ బాసటగా నిలవాలన్నారు. అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఉగ్ర మూకల అరాచకత్వాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల దుశ్చర్యలను భారతదేశంతో పాటు యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండించింది అన్నారు.

ఉగ్రదాడికి పాల్పడిన వారిని సరైన రీతిలో బుద్ధి చెప్పి ఇలాంటి దుశ్చర్యలు పునరాగం కాకుండా కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితిలో పార్టీలకతీతంగా భారతీయులందరూ ఏకతాటిపైకి వచ్చి ఉగ్ర మూకల దుశ్చర్యాలను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫరీద్ ఖాన్, స్వర్ణపుడి వెంకట రవీంద్ర, ఉగ్గిరాల వీరభద్రరావు, ఉదగిరి సత్యనారా యణ, కూరాడ రాము తదితరులు పాల్గొన్నారు.

# మేడేను విజయవంతంగా నిర్వహించాలి

- సిఐటియు నాయకులు రామరాజు



**రాజవొమ్మంగి.మేజర్‌న్యూస్ :** కార్మికులందరూ మే1న మేడేను విజయవంతంగా నిర్వహించాలని సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు పిలుపునిచ్చారు. రాజువమ్మంగిలో ఆదివారం సిఐటియు నాయకురాలు కె.వెంకటలక్ష్మి అధ్యక్షతన సిఐటియు,ప్రజా సంఘాల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా నేత రామరాజు మాట్లాడుతూ. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండా పని భారం పెంచి యాప్‌లు తెచ్చి అనేక రకాలుగా అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాల అమలవడం లేదని ఇచ్చిన అరకొర వేతనాలు సకాలంలో చెల్లించడం లేదని పని భారం పెరిగిపోతుంది తప్ప వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. మిడ్డే మీల్స్ వర్కర్ల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందన్నారు. చాలీచాలని జీతాలతో సతమతమవుతున్న వారిని పట్టించుకునేనాధుడే కరువయ్యాడనిఆవేదనవ్యక్తం చేశారు. భవన నిర్మాణం రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రులు, ఎలక్ట్రికల్ వర్కర్లు, కార్పెంటర్ వర్కర్లు,పెయింటర్లు,రాడ్ బెండింగ్,కాంక్రీట్ పని ఆ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం లేదని,వారికి రావాల్సిన సంక్షేమబోర్డునిధులుదారి మళ్లి పోతున్నాయని, వారికి రావలసిన పెండింగ్ క్లైమ్ నేటికీ అందలేదని తక్షణం వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరల భారం,కార్మికులు ఇబ్బందులు పడుతున్నకూటమి ప్రభుత్వం స్పందచడం లేదని విమర్శంచారు. హక్కులు సాధన కొరకు పోరాటాలే మార్గమని మేడేలో అన్నిరంగాల కార్మికులను కలుపుకుని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. 8 గంటల పనిదినం, కార్మికుల హక్కులపై సైదాంతిక దాడి జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక చోట్ల 10 గంటలు పని చేయించుకుని శ్రమ దోపిడీ చేస్తున్నారని, దీనిని ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వాళ్ల డిమాండ్ల పరిష్కారానికి మే 20న దేశవ్యాప్త సమ్మెకు కార్మికులుఐక్యంగా సిద్ధమవుతున్నారన్నారు. ఈసమావేశంలో అంగన్‌వాడీ, ఆశాయూనియన్,తాపీమేస్త్రీ,ఎలక్ట్రికల్, కార్పెంటర్, వ్యవసాయ కూలీ, తదితర సంఘాల నాయకులు సిహెచ్ కుమారి,ఎస్ వీరబాబు,వి భద్రం,ఏ యోహన్,పి ప్రసాద్,ఏ అమ్మిరాజు,పి సూర్యకుమారి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి

- స్కిల్ ఇండియా శిక్షణ ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్:** యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు,ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కిల్ ఇండియా సౌజన్యంతో రావులపాలెం బాయ్స్ హైస్కూల్లో నిర్వహించిన సౌర విద్యుత్ వినియోగ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ హరీష్ మధుర్‌తో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు శిక్షణా ధ్రువ పత్రాలను మరియు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. వివిధ పథకాల ద్వారా యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్, ఆకుల రామకృష్ణ, కె.వి.సత్య నారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## విద్యుత్ షాక్‌కు గు రై గిరిజన యువకుడు మృతి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని పాక వెల్తి గ్రామానికి చెందిన గిరిజన యువకుడుపప్పుల శివ ప్రసాద్(18) విద్యుత్ షాక్ కు గురై వైద్యం నిమిత్తంహాస్పిటల్ కు తరలించగామృతి చెందినట్లు జడ్డంగి పోలీసులు తెలిపారు. శివ ప్రసాద్ శనివారం రాత్రి వీధి లైట్ వెలగడం లేదని వీధిలోని కరెంటు స్తంభం కు అమర్చిన లైట్ ను కర్రతో కొట్టగా కర్ర మెయిన్ వైర్ కు తగలడంతో ఈ ప్రమాదంలో శివ ప్రసాద్ ఒళ్ళంతా కాలి తీవ్ర గాయాలతో పడి ఉండడంతో కుటుంబ సభ్యులు 108లో ఏలేశ్వరం సిహెచ్ సికు వైద్యం నిమిత్తం తరలించారు. శివ ప్రసాద్అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో పీఎం ప్రత్తిపాడు సిహెచ్ సిలో నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసామన్నారు.

## కొవ్వూరులో బోట్స్ నిర్వాహకులకు ఏప్రియల్ 29న అవగాహన సదస్సు

- నిర్మలా కుమారి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గోదావరి నదిలో చెక్క పడవలు (నావలు), తెప్పలు (ఫైబర్‌బోటు)పై చేపలవేట చేసే మత్స్యకారులకు ఫిషింగ్ లైసెన్స్ పై అవగాహన కార్యక్రమం కొవ్వూరులోని శివాలయం, విఐపి ఘాట్‌నందు ఏప్రియల్ 29వతేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా మత్స్య అధికారి/జాయింట్ డైరెక్టర్ టి. నిర్మలా కుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. మంగళవారం సాయంత్రం 4.00 గంటల నుంచి సమన్వయ శాఖల అధికారులతో గోదావరి నదీ ప్రాంతంలో బోట్స్ నిర్వహించే వారితో శివాలయం విఐపీ ఘాట్ వద్ద సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.